క్లుప్తంగా

నేడు సాయిరెడ్డిగూడలో మల్లన్న కల్యాణం

షాబాద్‌: మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడలో గురువారం మల్లన్న కేత మ్మల కల్యాణానికి సర్వం సిద్ధం చేసినట్లు దేవాలయ నిర్వాహకులు పొన్న సుధాకర్‌ రెడ్డి, దోసూరు గోపాల్‌ బుధవారం ప్రకట నలో తెలిపారు. గురువారం ఉదయం 12 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం మల్లన్న, కేతమ్మల కల్యాణం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాం తారెడ్డి బందోబస్తును ఏర్పాటు చేశారని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రాంచందర్‌

షాద్‌నగర్‌: మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్‌ మండల పరిధిలోని రామేశ్వరంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం షాద్‌నగర్‌ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఎమ్మె సంతోశ్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ రాంచందర్‌ ప్రారంభించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దర్గా వెంకటేశ్‌, ఆవ జగన్‌, మహిపాల్‌రెడ్డి, నాని, రోహన్‌, సూర్య, కార్తీక్‌, శ్రీచరణ్‌ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల ధరలకు రెక్కలు



ప్రత్యేకంగా వెలిసిన పండ్ల దుకాణాలు

చేవెళ్ల: మహా శివరాత్రి సందర్భంగా పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. మండల కేంద్రంలో రెండురోజుల క్రితం వరకు తక్కువగా ఉన్న ధరలు ఒక్కసారిగా పెరిగిపోవటంతో సామాన్య ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రజలు ఉపవాస దీక్షలను విడిచేందుకు పండ్లు కొనుగోలు చేస్తుంటారు. దీంతో పండ్ల వ్యాపారం జోరుగా సాగింది. వ్యాపారులు సైతం తమకు పండుగ సీజన్‌ కావటంతో మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని దీంతో ఇక్కడ అవే ధరలు అమ్ముతున్నామని అంటున్నారు.

దేవాలయానికి సౌండ్‌ సిస్టం అందజేత

షాద్‌నగర్‌: పట్టణంలోని సాయిబాబా కాలనీలో ఉన్న శివమారుతీ దేవాలయానికి కాలనీకి చెందిన శివకుమార్‌ సౌండ్‌ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు శివకుమార్‌ను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌, సెక్రటరీ రామకృష్ణ యాదవ్‌, కోశాధికారి వెంకటయ్య, గౌరవాధ్యక్షుడు క్రాంతి కుమార్‌, ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, సమన్వయకర్త వెంకన్నబాబు, సలహాదారుడు న్యాయవాది చంద్రయ్య, హెల్త్‌ ఎడ్యుకేటర్‌ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కొడంగల్‌: కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు బుధవారం కొడంగల్‌లో తిరుపతిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్‌ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.6వేల కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. డాబీఆర్‌ అంబేడ్కర్‌ చౌరస్తాను విస్తరిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రోడ్ల విస్తరణకు ప్రభుత్వం రూ.344 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి తాను అందుబాటులో ఉంటానన్నారు. సమావేశంలో మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ జగదీశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌ రాజేశ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్‌ అంబయ్య గౌడ్‌, పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్‌, నాయకులు కృష్ణంరాజు, దాము, నయీం, సోమశేఖర్‌, నర్సిములుగౌడ్‌, శంకర్‌ నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

- 6 ఎంఎల్‌ రిజర్వాయర్‌ నిర్మాణం పూర్తి
- మరికొన్ని రోజుల్లోనే అందుబాటులోకి..
- పూర్తిస్థాయి నీటి సరఫరాకు చర్యలు



ప్రారంభానికి సిద్ధమైన బోడిగుట్ట రిజర్వాయర్‌



గుట్టపైకి వేసిన భారీ పైప్‌లైన్లు

పహాడీషరీఫ్‌: హైదరాబాద్‌ మహా నగరాన్ని ఆనుకొని ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. మిషన్‌ భగీరథ ఫేజ్‌–1 కింద కొన్ని వాటర్‌ ట్యాంక్‌లు నిర్మించినప్పటికీ లక్షకు పైగా ఉన్న జనాభాకు సరిపడా పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఫేజ్‌–2 కింద రూ.113 కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం ప్రారంభమైన భారీ రిజర్వాయర్లు, పైప్‌లైన్ల నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఇప్పటికే పహాడీషరీఫ్‌లో 30 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ ప్రారంభం కాగా.. తాజాగా రూ.7.40 కోట్ల వ్యయంతో కొత్తపేట బోడిగుట్టపై నిర్మించిన 60 లక్షల లీటర్ల(ఆరు మిలియన్‌ లీటర్లు) సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ను మరికొన్ని రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జలమండలి అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో రిజర్వాయర్‌కు గ్రౌటింగ్‌ (నీటి లీకేజీల పరీక్ష) చేయనున్నారు. రిజర్వాయర్‌ను స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి ఇటీవల జలమండలి డిప్యూటీ జీఎం శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా..

జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రస్తుతం మూడు రోజులకొకసారి నీటి సరఫరా జరుగుతుంది. వేసవి ప్రారంభం కావడంతో ముందు నీటి సమస్య జఠిలమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో బోడిగుట్ట రిజర్వాయర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు చేపట్టారు. వేసవి అయినప్పటికీ కూడా హైదరాబాద్‌ మాదిరిగానే రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. కాగా ఈ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని అక్రమ కనెక్షన్లు ఉండడంతో డిమాండ్‌కు తగ్గ నీటిని సరఫరా చేసేందుకు అధికారులకు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ మున్సిపాలిటీలో రోజుకు 9.5 మిలియన్‌ లీటర్ల నీటి సరఫరా అవసరం ఉంది.

రూ.113 కోట్ల వ్యయంతో.

మిషన్‌ భగీరథ ఫేజ్‌–2 కింద రూ.113 కోట్ల వ్యయంతో మొదలుపెట్టిన రిజర్వాయర్ల నిర్మాణం, 160 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ల పనులు పూర్తయ్యాయి. అంతకుముందు ఫేజ్‌–1 కింద జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలో 5 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంక్‌లు, వాదే ముస్తఫాలో 20 లక్షల లీటర్ల రిజర్వాయర్‌, బిస్మిల్లా కాలనీలో 3 లక్షల ట్యాంక్‌, ఎర్రకుంటలో 90 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంక్‌ల నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. ఈ ట్యాంక్‌ల నిర్మాణం జరగక ముందు 2015–2016 సమయంలో షాహిన్‌నగర్‌ పరిసరాల ప్రజలు రెండు పర్యాయాలు శ్రీశైలం జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేసిన సందర్భాలున్నాయి.

మాజీ సీఎం కేసీఆర్‌ చొరవతోనే..



జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి మాజీ సీఎం కేసీఆర్‌ ప్రత్యేక చొరవ చూపారు. మొత్తం రూ.113కోట్ల వ్యయంతో రిజర్వాయర్లు, పైప్‌లైన్లు నిర్మించాం. రూ.7.40కోట్ల వ్యయంతో బోడిగుట్టపై నిర్మించిన రిజర్వాయర్‌ త్వరలోనే అందుబాటులోకి రానుండడంతో పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేసేందుకు అవకాశం కలుగుతుంది. నిర్మాణానికి నిబద్ధతతో పనిచేసిన జలమండలి అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నా. బడంగ్‌పేట్‌, మీర్‌పేట్‌ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు రూ.313 కోట్ల నిధులు రాబట్టి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.

– పి.సబితారెడ్డి, ఎమ్మెల్యే, మహేశ్వరం

విద్యార్థులకు అండగా కొండా మాధవరెడ్డి ఫౌండేషన్‌

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు

మహేశ్వరం: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు కృషిచేస్తామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జస్టిస్‌ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో 2024 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కలిగిన 11 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. అంతకు ముందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ జన్మదినం సందర్భంగా కేక్‌ కట్‌ చేసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క జంగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్యగౌడ్‌, అసెంబ్లీ కన్వీనర్‌ దేవేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు టి.యాదిశ్‌, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ కట్‌చేసి, పంచి పెట్టారు. గతేడాది పదోతరగతిలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు జస్టిస్‌ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో నగదు బహుమతులను ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్‌ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ'మ్మత్తు' రాజకీయాలు

- ఆగని ఆశావహుల ప్రయత్నాలు
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా హడావుడి
- ఓటర్లను ఆకట్టుకునేందుకు దావత్‌లు!

మంచాల: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ఆశావహులు గ్రామాల్లో పోటాపోటీగా విందులు వినోదాలతో హడావుడి చేస్తున్నారు. ప్రభుత్వం పలుమార్లు ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని చెప్పడం తప్ప, ఖచ్చితమైన షెడ్యూల్‌ ప్రకటించలేదు. ఎన్నికల షెడ్యూల్‌ ఎప్పుడు వచ్చినా.. పోటీకి సిద్ధంగా ఉండాలని రాజకీయ పార్టీలు కూడా కార్యకర్తలకు పిలుపు నిచ్చాయి. దీంతో గ్రామాల్లో నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మర యత్నాలు చేస్తున్నారు.

స్పష్టత లేకపోయినా..

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు ఒక్కో పార్టీకి, ఒక్కో గ్రామంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున ముందుకు వస్తున్నారు. ఇంకా రిజర్వేషన్లు ఖరారు కాలేదు. ఎన్నికల షెడ్యూల్‌ ప్రకటించలేదు. అభ్యర్థులు ఎవరు అనే అంశం పై రాజకీయ పార్టీలు కూడా స్పష్టత ఇవ్వలేని పరిస్థితి. అయినా గ్రామాల్లో పోటీ పడి ఆశావహులు ఓటర్లను ఆకట్టుకోవడానికి దావత్‌ల పేరుతో మత్తులో ముంచేత్తుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయోనని ఆశగా ఎదురు చూస్తున్నారు.

కాలయాపన..

గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాది దాటింది. 2024 ఫిబ్రవరి 2న ముగిసినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌ గెలుపునకు కృషిచేయాలి



సబితాఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మండల నాయకులు

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మొయినాబాద్‌రూరల్‌: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మొయినాబాద్‌ మండల బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మండల నాయకులతో కలిసి బుధవారం నగరంలోని సబితారెడ్డి నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పనిచేసినప్పుడే గెలుపు సాధ్యమవుతుందని సూచించారు. బీఆర్‌ఎస్‌ గెలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల నాయకులు ముదిగొండ శ్రీహరియాదవ్‌, ముదిగొండ రవియాదవ్‌, మక్తాల సురేందర్‌గౌడ్‌, శ్రీరామ్‌నగర్‌ కృష్ణారెడ్డి, పరమేశ్‌, ప్రసాద్‌, జెల్లల మల్లేశ్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



మొయినాబాద్‌లో విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నం



షాబాద్‌: విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

మొయినాబాద్‌: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎంపీ విశ్వేశ్వరరెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి కేక్‌ కట్‌చేయించి వేడుకలు చేపట్టారు. అనంతరం మొయినాబాద్‌ మున్సిపల్‌ కేంద్రంలో కేక్‌ కట్‌చేసి, పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్‌, రాష్ట్ర కౌన్సిల్‌ మెంబర్‌ నస్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కన్వీనర్‌ వెంకటేశ్‌గౌడ్‌, నాయకులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్‌: మండల కేంద్రంలోని ముదిరాజ్‌ భవన్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన 13 మంది పేద విద్యార్థులకు రూ.1500 రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరు మాణయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి పట్టణంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహంలో కేక్‌ కట్‌ చేశారు. అదేవిధంగా 2024లో 10వ తరగతి ఫలితాల్లో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన 10మంది విద్యార్థులకు రూ.2,500ల స్కాలర్‌షిప్‌ చెక్కులను మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి జిల్లా కౌన్సిల్‌ సభ్యుడు వాసుదేవ్‌ కన్నా, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి ఉత్సవాలు



ముట్పూర్‌లో ఎద్దుల బండ్ల ఊరేగింపు



బోనాల ఊరేగింపు

కొందుర్గు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం కొందుర్గు, జిల్లేడ్‌ చౌదరిగూడ మండలాల్లోని శివాలయాల వద్ద ఉత్సవాలను నిర్వహించారు. రావిర్యాల సోమలింగేశ్వరస్వామి, కొందుర్గు ఉమామహేశ్వరస్వామి, పంచలింగేశ్వరస్వామి, ముట్పూర్‌ మల్లికార్జునస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ముట్పూర్‌లో స్వామివారికి బండ్లు, బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు పలువురినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.



ఆలయంలో భక్తుల సందడి



మహేశ్వరం శివగంగ ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, ఆమె తనయుడు

వైభవంగా రాజరాజేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- దర్శనానికి బారులు తీరిన భక్తులు
- ప్రత్యేక చర్యలు చేపట్టిన ఆలయ సిబ్బంది



ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు



పూజలో అర్బన్‌ ఫైనాన్స్‌ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చల్లా నర్సింహా రెడ్డి

మహేశ్వరం: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర ఆలయానికి బుధవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయంలో శివపార్వతులు, గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం, హారతి, కుంకుమార్చన, రుద్రాభిషేకం, మంగళహారతి, సహస్రనామం, బిల్వార్చన, మంత్ర పుష్పము, గణపతి పూజ, తీర్థ ప్రసాదములు పలు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. సాయంత్రం ఉపవాస దీక్షలు విరమించడానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. రాత్రి ఆలయ ఆవరణలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శివగంగలో ఆలయం ఆధ్వర్యంలో శివగంగ ఆలయం పక్కన ఉన్న గడికోట మైదానంలో రంగుల రాట్నం, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ దుకాణాలతో సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మహేశ్వరం ఆలయ కమిటీ చైర్మన్‌ అల్లె కుమార్‌, ఆలయ డైరెక్టర్లు మోదిని రాకేశ్‌, ఒగ్గు శంకర్‌, పెయ్యల సువర్ణ, పోతర్ల తిరుపతయ్య, గద్దగూటి నరేశ్‌, ఏపూరి సాయిలు, కనగట్ల శ్రీశైలం, ఆలయ ఈఓ మురళీకృష్ణ, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు తగు చర్యలు తీసుకున్నారు. ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, రాష్ట్ర అర్బన్‌ ఫైనాన్స్‌ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చల్లా నర్సింహారెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యేలు కేఎల్లార్‌, తీగల కృష్ణారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పరమేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు ఉపావాస దీక్షలు చేపట్టి తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.



తుక్కుగూడ: కళాకారులకు బహుమతులు అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



మీర్‌పేట: జిల్లెలగూడలోని శివాలయంలో స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు



మహేశ్వరం: ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



బడంగ్‌పేట్‌: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌, మాజీ మేయర్‌ పారిజాత

అంబేడ్కర్‌ యువజన సంఘం అధ్యక్షుడికి సన్మానం

బొంరాస్‌పేట: అంబేడ్కర్‌ యువజన సంఘం కొడంగల్‌ నియోజకవర్గ అధ్యక్షుడిగా రేగడిమైలారానికి చెందిన చెవిటి శ్రీనివాస్‌ ఎన్నికైన సందర్భంగా కొడంగల్‌ పట్టణానికి చెందిన రమేష్‌ బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం రేగడిమైలారంలో అంబేడ్కర్‌ విగ్రహం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌, అంబేడ్కర్‌ సంఘాల నాయకులు సన్మానం చేశారు. అంబేడ్కర్‌ సంఘాలకు నాయకత్వం వహిస్తూ మద్దతునిస్తానన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

కేశంపేట: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో భక్తులు మహాశివరాత్రిని పురస్కరించుకొని వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణాన్ని బుధవారం ఘనంగా జరిపించారు. గ్రామానికి చెందిన జంగచారి సరిత దంపతులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యాదయ్యచారి, శేఖర్‌చారి, భాస్కరాచారి, రాజుచారి, మాధవాచారి, దశరథచారి, రామాచారి, కర్ణాకర్‌, వెంకటేశ్‌, రవీంద్ర, ప్రవీత్‌, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.